క్లుప్తంగా

కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలి



వర్ని: రాష్ట్రంలో అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులను విడుదల చేస్తుందని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు గీతా మూర్తి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మోర్చా సమ్మేళనంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కేంద్ర పథకాలు, చేపట్టిన పనుల గురించి వివరించారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. సమావేశంలో బీజేపీ బాన్సువాడ నియోజకవర్గ బాధ్యులు మాల్యాద్రిరెడ్డి, ఇన్‌చార్జి భాస్కర్, మండల అధ్యక్షుడు శంకర్ పాల్గొన్నారు.

13న కేంద్ర మాజీ మంత్రి రాక



పెర్కిట్(ఆర్మూర్): పట్టణంలోని క్షత్రీయ కల్యాణ మండపంలో ఈ నెల 13న నిర్వహించే బీజేపీ వివిధ మోర్చాల కార్యవర్గ సమావేశానికి రాజ్యసభ సభ్యుడు, మాజీ కేంద్ర మంత్రి ప్రకాష్ జవదేకర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు పార్టీ పట్టణ అధ్యక్షుడు జెస్సు అనిల్ తెలిపారు. పెర్కిట్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశానికి ఎంపీ ధర్మపురి అర్వింద్ హాజరు కానున్నట్లు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు తప్పకుండా హాజరు కావాలని కోరారు. నాయకులు పాన్ శ్రీనివాస్, మీసాల రాజేశ్వర్, భవాని నవీన్, పులి యుగందర్, చిక్యాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

18న ఆన్‌లైన్ క్విజ్ పోటీలు



బోధన్‌రూరల్(బోధన్): హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ ప్రేరణతో ఈనెల 18న, యువతలోని నైపుణ్యాన్ని వెలికితీయడానికి, రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి దొడ్ల రవీందర్ రెడ్డి అన్నారు. సాలూర మండలంలోని మందర్న, హున్సా, ఖాజాపూర్ గ్రామాల్లోని యువకులకు, విద్యార్థులకు, శనివారం ఆయన క్విజ్ కాంపిటీషన్‌పై అవగాహన కల్పించి, రిజిస్ట్రేషన్ చేయించారు. విద్యార్థులు, యువకులు ప్రతి ఒక్కరు వెంటనే 7661 899 899 నెంబర్‌కు ఒక్క మిస్డ్ కాల్ ఇచ్చి రిజిస్టర్ కావాలని కోరారు. నాయకులు రవి, అశోక్, శంకర్, రాములు, మనోజ్, లక్ష్మణ్, ప్రకాష్ హనుమాండ్లు, భాస్కర్, నాగనాథ్, రమేష్, సుభాష్, నరేందర్, సాయిలు పాల్గొన్నారు.

ఆర్అండ్‌బీ సెక్షన్ కార్యాలయం ప్రారంభం



వేల్పూర్: వేల్పూర్ మండలానికి రహదారులు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి మంజూరు చేయించిన ఆర్అండ్‌బీ సెక్షన్ కార్యాలయాన్ని డీసీసీబీ వైస్‌చైర్మన్ కుంట రమేశ్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. ఎంపీపీ బీమజమున, ఆర్అండ్‌బీ డీఈ రవీందర్‌రెడ్డి, ఏఈ నర్సయ్య, ఎంపీడీవో కమలాకర్, సర్పంచులు ఎడ్ల రాజేశ్వర్‌రెడ్డి, తీగెల రాధామోహన్, ఏనుగు గంగారెడ్డి, నితీష్‌కుమార్, ఎంపీటీసీ గంగాధర్ పాల్గొన్నారు.

కవిత ఓడినా పింఛన్లు బంద్ కాలేదు

ఖలీల్‌వాడి: గత ఎన్నికల్లో కల్వకుంట్ల కవితను ఓడించినా నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పెన్షన్లు బంద్ కాలేవని డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని 49వ డివిజన్‌లో హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం నిర్వహించారు. కసాబ్‌గల్లిలో ఏర్పాటు చేసిన కర్నార్ మీటింగ్‌లో డీసీసీ అధ్యక్షుడు మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులు కేసీఆర్ అధికారంలోకి రాకపోతే సంక్షేమ పథకాలు అందవని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, సంక్షేమ పథకాలను ఏ రాజకీయ పార్టీ ముట్టుకోదని తెలిపారు. కవిత ఓడిపోయినా జిల్లా ప్రజలకు పింఛన్లు వస్తున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రూ.500లకే గ్యాస్ సిలిండర్‌ను అందిస్తామని చెప్పారు. డీసీసీ ఉపాధ్యక్షుడు తాహెర్‌బిన్‌హుందాన్, నగర అధ్యక్షులు కేశ వేణు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

శిథిలావస్థకు చేరిన వంతెన

- ఇబ్బందుల్లో వాహనదారులు
- పట్టించుకోని అధికారులు



గుంతలు తేలి ప్రమాదకరంగా మారిన వంతెన



జన్నేపల్లి వంతెన కింది భాగంలో పేరుకుపోయిన చెత్తాచెదారం

మాక్లూర్: మాక్లూర్ మండలం చిక్లి, నవీపేట మండలం జన్నేపల్లి మధ్యలో ఉన్న వాగుపై 60ఏళ్ల క్రితం నిర్మించిన వంతెన ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుంది. ఈ వంతెన గుండా నిత్యం ఆర్టీసీ బస్సులతో పాటు వందలాది ఇతర ప్రయివేట్ వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. దీంతో వాహనదారులు భయాందోళన మధ్య ప్రయాణం సాగిస్తున్నారు. అయినా ఆర్అండ్‌బీ అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

వర్షం కురిస్తే అంతే...

వర్షం కురిస్తే చాలు నీరంత వంతెనపై నిలిచి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారుతుంది. భారీ వర్షాలు కురిసినప్పుడు వరదనీరు వంతెన పై నుంచి పారుతుంది. వరదనీరుతో పైనుంచి కొట్టుకు వచ్చిన వృక్షాలు, చెత్తచెదారం అంతా వంతెన కింది భాగంలో నిలిచిపోవడంతో వంతెనకు ప్రమాదకరంగా మారుతుంది. సుమారు పావు కిలోమీటరు పొడువు ఉన్న వంతెన కొన్ని చోట్ల కుంగిపోయింది. పలుచోట్ల పగుళ్ల ఏర్పడ్డాయి. వర్షాకాలంలోనైతే ఏ క్షణమైన కూలిపోవచ్చని స్థానికులు భయంగానే ప్రయాణం సాగిస్తుంటారు. అలాగే కొందరు ఇసుక దొంగలు రాత్రి సమయాల్లో వంతెనకు అతి సమీపంలో ఇసుక తీయటం వల్ల కూడా వంతెన కుంగిపోతున్నట్టు స్థానికులు వెల్లడిస్తున్నారు. ఈ వ్యవహారంలో సంబంధిత అధికారులు చూసిచూడనట్టు ఉంటున్నారనే విమర్శలు ఉన్నాయి. ఈ వంతెనపై కొన్నిచోట్ల గుంతలు ఏర్పడటం వల్ల గడిచిన సంవత్సర కాలంలో అనేక ప్రమాదాలు జరిగాయి. వర్షాకాలం ప్రారంభమైనందున ఇప్పటికైనా అధికారులు స్పందించి నూతన వంతెనను నిర్మించాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

కొత్త వంతెన నిర్మించాలి..



గతంలో ఒకసారి వరదనీటి తాకిడికి సగం వంతెన కూలిపోయింది. అప్పట్లో తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టారు. కొన్నిచోట్ల పగుళ్ల ఏర్పడి కుంగిపోయింది. ప్రస్తుతం ఈ వంతెన ప్రమాదకరంగా మారింది. అధికారులు స్పందించి, నూతన వంతెన నిర్మించాలి.

–ఎస్ రవి, వాహనదారుడు, చిక్లి

ప్రజలంతా బీఆర్ఎస్ వైపే..



బీఆర్ఎస్ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

పెర్కిట్(ఆర్మూర్): తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను చూసి రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉన్నారని పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి అన్నారు. ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో పట్టణానికి చెందిన మేరు సంఘాల సభ్యులు, నందిపేట మండలం లక్కంపల్లి, వెల్మల్ గ్రామాలకు చెందిన పలు కుల సంఘాల సభ్యులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వారిని బీఆర్ఎస్ కండువాతో పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన తనను ప్రజలు మూడోసారి గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. అలాగే పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు కల్పిస్తామన్నారు. నాయకులు పూజ నరేందర్, ఆలూర్ శ్రీనివాస్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సమస్యలపై నిరంతర పోరాటం



నవీపేట్‌లో కేక్ కట్ చేస్తున్న వీహెచ్‌పీఎస్ ప్రతినిధులు

నవీపేట: దివ్యాంగుల సమస్యలపై వీహెచ్‌పీఎస్ నిరంతరంగా పోరాడుతూనే ఉంటుందని దివ్యాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షురాలు సుజాత సూర్యవంశి పునరుద్ఘాటించారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మట్లాడారు. ఎంఎస్‌పీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీహెచ్‌పీఎస్ 30 డిమాండ్లతో వరుస ఆందోళనలు చేపట్టిందన్నారు. ఉద్యమ ఫలితంగానే దివ్యాంగులకు రూ. వెయ్యి పింఛన్‌ను పెంచారని పేర్కొన్నారు. మిగతా డిమాండ్ల సాధనకు ఈనెల 13నుంచి వరుస ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. పింఛన్ రూ. వెయ్యి పెరగడంతో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. సంఘ నాయకులు తదితరులు ఉన్నారు.

లోక్ అదాలత్‌తో ఇరు పక్షాలకు న్యాయం





ఆర్మూర్ కోర్టు ఆవరణలో లోక్ అదాలత్ నిర్వహిస్తున్న న్యాయమూర్తులు.. బోధన్ కోర్టులో..

ఆర్మూర్‌టౌన్: లోక్ అదాలత్‌లో ఇరు పక్షాలకు న్యాయం జరుగుతుందని సీనియర్ సివిల్ జడ్జి నసీం సుల్తానా, జూనియర్ సివిల్ జడ్జి దీప్తి పేర్కొన్నారు. ఆర్మూర్ మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో శనివారం లోక్ అదాలత్ కార్యక్రమంలో పలు కేసులను పరిష్కరించారు. కక్షిదారులను విచారించి రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించారు. అనంతరం సివిల్, ఎక్సైజ్, బ్యాంకులకు సంబంధించిన కేసులను న్యాయమూర్తులు పరిష్కరించారు. సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ వకులాభరణం వెంకటేశ్వర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చిన్నారెడ్డి పాల్గొన్నారు.

బోధన్ పట్టణంలో..

బోధన్: పట్టణంలోని కోర్టులో శనివారం మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో సివిల్, క్రిమినల్ ఇతర 191 కేసులు పరిష్కరించారు. ఇందుకు 5వ జిల్లా అదనపు న్యాయమూర్తి రవికుమార్, సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రుబిన ఫాతిమా నేతృత్వంలో మూడు బెంచ్ లను ఏర్పాటు చేశారు.

ఘనంగా సుపరిపాలన దినోత్సవం



సాలూరలో మాట్లాడుతున్న ఎంపీపీ బుద్దె సావిత్రి



దొంకేశ్వర్‌లో మాట్లాడుతున్న అధికారులు



రుద్రూర్‌లో..

రుద్రూర్/దొంకేశ్వర్(ఆర్మూర్)/బోధన్‌రూరల్/బాల్కొండ/పెర్కిట్(ఆర్మూర్)/వేల్పూర్: రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం ప్రభుత్వ కార్యాలయాల్లో సుపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాలు, గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా మండల అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ పాలన విధానాలను వివరించారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత జిల్లాల పునర్విభజన, నూతన మండలాలు, గ్రామ పంచాయతీల ఏర్పాటుతో పరిపాలన వికేంద్రీకరణతో పాటు ప్రజలకు పాలన మరింత చేరువైందని వివరించారు. అధికారులు, ప్రజాప్రతినిధుల్లో జవాబుదారీతనం పెరిగిందన్నారు. ప్రజలందరికీ సంక్షేమ పథకాలు లభించడంతో సంతోషంగా ఉన్నారన్నారు. వేల్పూర్‌లో ఆర్అండ్‌బీ డీఈ రవీందర్‌రెడ్డి, ఏఈ నర్సయ్యను ప్రజాప్రతినిధులు, అధికారులు సన్మానించారు.



నడిమి తండాలో..



ఆలూర్ గ్రామంలో..



వేల్పూర్‌లో అధికారులను సన్మానిస్తున్న నాయకులు

బాసర కవి సమ్మేళనంలో జిల్లా కవులు



బాసర జ్ఞాన సరస్వతి దేవస్థానంలో జిల్లా కవులను సన్మానిస్తున్న నిర్వాహకులు

బోధన్: తెలంగాణ దశాబ్ది ఉత్సావాల్లో భాగంగా నిర్మల్ జిల్లా బాసర జ్ఞాన సరస్వతి దేవస్థానం ఆధ్వర్యంలో శనివారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన కవి సమ్మేళనానికి జిల్లా కవులు హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో బోధన్ పంపా సాహితీ పీఠం అధ్యక్షుడు అజయ్ కుమార్, కవులు డాక్టర్ పింగళి గంగాధర్, ఉషాకోయల సత్యనారాయణ, మొగిలి స్వామిరాజ్, నిజామాబాద్ జిల్లాకు చెందిన కవులు పురం శంకర్, అనిత, సిరిగాద శంకర్, డొగర్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఆలయ ఏఈవో సుదర్శన్ గౌడ్ కవులను ఘనంగా సన్మానించారు.



పంపా సాహితీ పీఠం అధ్యక్షుడు అజయ్ కుమార్‌కు..

పీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



ఎడపల్లి(బోధన్): మండలంలోని జానకంపేట, మంగళపాడ్ గ్రామాలలో బీజేపీ నాయకులు రైతులతో కలిసి పీఎం మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రైతులకు అన్ని రకాల పంటలకు మద్దతు ధర పెంచిన సందర్భంగా క్షీరాభిషేకం చేశామన్నారు. జానకంపేట మండల పార్టీ అధ్యక్షుడు కమలాకర్ రెడ్డి, సర్పంచ్ పాట్లోల సాయిలు, నాయకులు పాల్గొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక

రుద్రూర్: మండలంలోని రాయకూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సతీష్, సాయికుమార్ శనివారం బీజేపీలో చేరారు. వర్నిలో రాష్ట్ర మహిళ మోర్చా అధ్యక్షురాలు గీతామూర్తి సమక్షంలో వారు బీజేపీ కండువా కప్పుకున్నారు. బాన్సువాడ నియోజకవర్గ బీజేపీ నాయకులు మల్యాద్రి రెడ్డి, కొత్తకొండ భాస్కర్, రుద్రూర్ మండల అధ్యక్షుడు సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



సమాచారం..

భక్తిశ్రద్ధలతో బోనాల ఊరేగింపు

వేల్పూర్: మండలంలోని పడగల్ గ్రామంలో శనివారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ ఉత్సవాల్లో భాగంగా బోనాల ఊరేగింపు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముదిరాజ్ సంఘ సభ్యులు పెద్దసాయన్న, శ్రీధర్, నెహ్రూ, కర్రెన్న, మధు, వేదపండితుడు రఘురామాచార్యులు, మహిళలు పాల్గొన్నారు.



పడగల్‌లో బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్తున్న భక్తులు

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



మాట్లాడుతున్న గీత పనివారల సంఘ సభ్యులు

రుద్రూర్: రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని గీత పనివారల సంఘం రాష్ట్ర కార్యదర్శి విఠల్ గౌడ్ డిమాండ్ చేశారు. కోటగిరి మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హామీలు ఇచ్చి తొమ్మిదేళ్ల గడుస్తున్న ఒక్క హామీ కూడా అమలు చేయలేదని ఆరోపించారు. కుల వృత్తుల వారి కోసం ప్రభుత్వం ప్రకటించిన రూ.లక్ష రుణంలో గీత కార్మికుల ఆప్షన్ లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. బీసీ కార్పొరేషన్ ద్వార ఇచ్చే రూ.లక్ష రుణాన్ని గీత కార్మికులకు వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. సంఘం మండల అధ్యక్షుడు వెంకాగౌడ్, నరేష్ గౌడ్, శ్రీధర్ గౌడ్, పండరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	అనంత 11.10, కౌశిక్ శర్మ-1.10 స్పైడర్ మాన్ అక్రాస్(తెలుగు) – 3.30 మేమ్ ఫేమస్ -6.35 పరేషాన్ -9.45
స్క్రీన్-2 –	ట్రాన్స్‌ఫార్మర్స్ (3డి-తెలుగు)-10.40, 1.35, 4.30, 7.25, 10.20
స్క్రీన్-3 –	టక్కర్ 12.20, 6.30, 9.30 మేమ్ ఫేమస్ 3.20
స్క్రీన్-4 –	అన్‌స్టాపబుల్ 10.35 7.00 ఇంటింటి రామాయణం 4.05 9.35

ఆందోళన కార్యక్రమాలు వాయిదా

పెర్కిట్(ఆర్మూర్): గ్రామ పంచాయతీ కార్మికులు, సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 12న కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టనున్న ధర్నాను రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు వాయిదా వేస్తున్నట్లు జేఏసీ ప్రధాన కార్యదర్శి యజ్ఞ నారాయణ, కన్వీనర్ దాసు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో దశాబ్ది వారోత్సవాలు, ఎండలు, వడగాలులు ఎక్కువైన నేపథ్యంలో కార్యక్రమాలు వాయిదా వేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ నెల 18 తర్వాత కార్యాచరణ ప్రకటిస్తామన్నారు.

సంక్షిప్తం

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలో శనివారం దివ్యాంగుల ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, మంత్రి ప్రశాంత్ రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. దివ్యాంగులకు పెన్షన్ మరో రూ.వెయ్యి పెంచడంపై హర్షం వ్యక్తం చేశారు. దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గోపి శ్రీకాంత్, రాధ, సుఖిదాస్, శంకర్ దాస్, దేవెందర్, తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక.

బాల్కొండ: మండలంలోని కిసాన్‌నగర్‌కు చెందిన సీనియర్ సిటిజన్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మనోహర్, గౌరవ అధ్యక్షుడిగా మల్లయ్య, ఉపాధ్యక్షులుగా ఒడ్డెన్న, తుకారాం, కార్యదర్శిగా మల్లాది, కోశాధికారిగా సాయన్న, లీగల్ అడ్వజయిర్‌గా జగన్ ఎన్నికయారు. అసోషియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

సీసీ డ్రెయినేజీ పనులు ప్రారంభం



రెంజల్(బోధన్): మండల కేంద్రంలో సీసీ డ్రెయినేజీ నిర్మాణ పనులను శనివారం ఎంపీపీ లోలపు రజని, జెడ్పీటీసీ విజయ ప్రారంభించారు. అలాగే రెంజల్‌లోని గాంధీ చౌరస్తాలో హైమాస్ట్ లైట్ల పనులను స్థానిక ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. సర్పంచ్ మర్ల రమేశ్‌కుమార్, మాజీ ఎంపీటీసీ కిషోర్, బీఆర్ఎస్ నాయకుడు అంజయ్య, బీజేపీ నాయకుడు సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అర్బన్ పార్క్ కోసం స్థల పరిశీలన



ఇందల్వాయి: మండలంలోని నేషనల్ హైవే పక్కన అడవిలో అర్బన్ పార్క్ నిర్మించడానికి శనివారం రాత్రి ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, డీఎఫ్‌వో వికాస్ మీనా స్థల పరిశీలన చేశారు. కార్యక్రమంలో ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దాసు, ఎంపీపీ రమేష్ నాయక్, ఎంపీటీసీ చింతల దాసు, ఎసిఎస్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.